News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :222 | ఖమ్మం | సోమవారం సెప్టెంబర్ 22, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- ఊరురా తొమ్మిది రోజులపాటు జరుగనున్న వేడుకలు
- తీరొక్క పూలతో ఆడబిడ్డలు బతుకమ్మకు పూజలు
- తొలిరోజు బతుకమ్మ పాటలతో హెూరెత్తిన పల్లె, పట్టణాలు
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, యువతులు, చిన్నారులు
- వేయి స్తంభాల గుడిలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



# తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు



తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలు చేసుకున్నారు. పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో సందడిగా వాతావరణం ఏర్పడింది. మరోవైపు బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లా కేంద్రాలు, అన్ని కాలేజీలు, మాల్స్‌లోనూ బతుకమ్మ సంబరాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇవాళ్టి నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే విడుదల చేశారు. ముఖ్యంగా వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి వద్ద ఏర్పాటు చేసిన సంబురాలు అంబరాన్నంటాయి. వేయి స్తంభాల గుడి పరిసరాలు దద్దరల్లిపోయాయి.

తెలంగాణలో అతిపెద్ద పండుగైన పువ్వుల పండగ రానే వచ్చింది. పిత్తరమాస నాడు ఎంగిలి పూల బతు కమ్మతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు ఊదురా అంగరంగ వైభవంగా సాగనున్నాయి. తొలి రోజైన నేడు పల్లెల్లో ఎంగిలిపూల బతుకమ్మ సందడి ఘనంగా ఆరంబమైంది. ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ పిల్లల మొదలుకొని పెద్దల వరకు చప్పట్లు, కోలాటాలతో సంతోషంగా" ఆడిపాడారు. ఇవాల్టి నుండి సద్దుల బతుకమ్మ వరకు పల్లెపల్లెన బతుకమ్మ సంబరాలు జరగను న్నాయి. చిన్న పెద్ద అని తేడా లేకుండా అంతా కలిసి ఆడిపాడుతూ జరుపుకుంటారు.

**మానుకోటలో**

మహబూబాబాద్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రంలో స్థానిక రాము మందిరం, ఆంజనేయులు గుడి, వాసవి దేవాలయం, వేణుగోపాలస్వామి గుడి, శివాలయం. అయ్యప్ప దేవాలయం, సాయిబాబా గుడి, తదితర దేవాలయాల్లో అందంగా తీర్చిన బతుకమ్మలను మహిళలు పెద్ద ఎత్తున దేవాల యాలకు వెళ్లి ఒకచోట పెట్టి బతుకమ్మలు ఆడారు.

**ములుగులో**

బతుకమ్మ సంబురాలు ములుగు, మర్కుక్ మండలం లోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు.

వివరాలు 2లో..

# అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు..

## మేడారంపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశం



- మేడారం జాతర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలగవద్దని స్పష్టం
- పూజారుల సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు నిర్ణయం
- ఈ నెల 23న మేడారం సందర్శించి డిజైన్లు ఖరారు చేయనున్న ముఖ్యమంత్రి
- అమ్మవార్ల గద్దెలను యథాతథంగా ఉంచాలని కీలక ఆదేశం
- 2026 జాతర నాటికి ప్రపంచస్థాయి సదుపాయాల కల్పనే లక్ష్యం

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జాతర

వివరాలు 2లో..

## వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ

# వదలను



- చింతమడక బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కవిత
- వేదికపై ప్రసంగిస్తూ భావోద్వేగానికి లోనైన వైనం
- తనను కుటుంబం నుంచి దూరం చేసిన వారిని వదిలిపెట్టను అని హెచ్చరిక
- సిద్దిపేట, చింతమడక కొందరి సొంత ఆస్తి కాదంటూ విమర్శలు
- తెలంగాణ ఉద్యమానికి చింతమడక గ్రామమే పునాది అని వ్యాఖ్య
- కేసీఆర్‌కు చెడ్డపేరు తెచ్చేవారిపై మాట్లాడితే తనను బద్నామ్ చేశారన్న కవిత

బీఆర్ఎస్ ఎంపీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను తన కుటుంబం నుంచే దూరం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టనని ఆమె తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సిద్దిపేట జిల్లాలోని చింతమడక గ్రామంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆమె, ప్రసంగం సందర్భంగా భావోద్వేగానికి గురయ్యారు. కొందరు నేతల తీరుపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

వివరాలు 2లో..



## కాశ్మీర్ సమస్య పరిష్కారమైతేనే..

# లేదంటే నో ఫ్రెండ్‌షిప్

### ఇండియాపై విషం చిమ్మిన పాక్ పీఎం

- కశ్మీర్ సమస్య తేలకుండా భారత్‌తో సత్సంబంధాలు అసాధ్యమన్న షెహబాజ్
- భారత్ సహకరించాల్సింది పోయి యుద్ధ వైఖరి అవలంబిస్తోందని విమర్శ
- కశ్మీర్ అంశాన్ని గాజాలో జరుగుతున్న యుద్ధంతో పోల్చిన పాక్ ప్రధాని
- గత యుద్ధాలతో బిలియన్ల డాలర్లు నష్టపోయామని ఆవేదన

లండన్: పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ మరోసారి భారత్?పై విషం చిమ్మారు. ఇండియా సహకార పొరుగు దేశంగా ఉండటానికి బదులుగా పోరాట ధోరణిని అవలంబిస్తోందని ఆరోపించారు. ఇకనైనా కాశ్మీర్?లో శాంతి నెలకొల్పడానికి ఇండియా ప్రయత్నాలు చేయాలని నీతులు వల్లించారు. బ్రిటన్ పర్యటనలో ఉన్న షెహబాజ్ షరీఫ్ ఆదివారం (సెప్టెంబర్ 21) లండన్‌లోని పాకిస్తానీ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

వివరాలు 2లో..

# కేఏ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. ఓ యువతి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ లోని పంజాగుట్ట పోలీసులు పాల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. కేఏ పాల్ కంపెనీలో నైట్ షిఫ్టులో పనిచేస్తున్న యువతి ఆయనపై ఫిర్యాదు చేసింది.విధి నిర్వహణలో ఉన్న తనను కేఏ పాల్ లైంగికంగా వేధింపులకు గురిచేశాడని బాధితురాలు పేర్కొంది. దీనికి సంబంధించిన వాట్సాప్ మెసేజ్ లను పోలీసులకు అందజేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పంజాగుట్ట పోలీసులు తెలిపారు.

వివరాలు 2లో..



# నేటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది

- దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానున్నట్టు ప్రధాని మోదీ ప్రకటన
- నవరాత్రుల తొలి రోజైన సోమవారం నుంచి కొత్త రేట్లు అమలు
- భారీగా తగ్గనున్న నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు
- దీనిని ప్రజల కోసం 'పొదుపు పండగ'గా అభివర్ణించిన ప్రధాని
- అమల్లోకి రానున్న 5%, 18% రెండు శ్లాబుల కొత్త జీఎస్టీ విధానం
- పేదలు, మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనమని వెల్లడి

దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీపికబురు అందించారు. నవరాత్రుల తొలి రోజైన సోమవారం (సెప్టెంబర్ 22) నుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానుందని ప్రకటించారు. కొత్తగా అమలవుతున్న జీఎస్టీ సంస్కరణల వల్ల వస్తువుల ధరలు గణనీయంగా

వివరాలు 2లో..



# ప్రభుత్వం స్పందించాలి, సమ్మెను విరమింప చేయాలి...

● సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 21,**రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాల లు మరియు హాస్టల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు. దినసరి కార్మికులు 11 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటి కీ ప్రభుత్వం మరియు గిరిజన సంక్షేమ శాఖ ఇప్పటికీ స్పందించకపోవడం తీవ్రంగ ఖండిస్తున్నామని. సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్ అన్నారు.

గిరిజన సంక్షేమ శాఖ వెంటనే చర్యలు జరిపి కార్మికుల డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కనీస చట్టం అమలు చేయకపోగా. ఇప్పటికీ ఇస్తున్న వేతనాలను తగ్గించి శ్రమ దోపిడీ పాల్పడటం అమాన నియమని విమర్శించారు. కాంట్రాక్టర్స్ కార్మికులు దినసరి కార్మికులు పనిచేస్తున్నారు వారందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు సమ్మె చేస్తున్న కార్మికులకు సేవాలాల్ సేన సంఘం మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం సమ్మెపాట్ల తక్షణమే స్పందించాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న శిబిరాలను సమీకరించి ఆందోళన మరింత ఉధృతం చేస్తామని గూగులోత్ బద్రు నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికార పార్టీ చెందిన గిరిజన ఎమ్మెల్యేలు కూడా వెంటనే జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన కోరారు..

## గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు హాజరుకావాలి.

● ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 21:**సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాల పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ను అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.ల

## జగన్నాధపురం గ్రామం లోని అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు.



**సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**
మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక %ఢ%విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క చొరవతో. అదనంగా 14 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినారు. గ్రామంలో కొత్తగా ఇల్లు కట్టుకున్న వారు, గతంలో ఎక్కడైతే అవసరము ఉన్నదో దాన్ని గుర్తించిన చోట,
విద్యుత్ స్తంభాలు దూరం ఎక్కువ ఉన్నచోట ఈ కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో ...చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బండెల నాగార్జున. విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస ఎల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు,తోటకూరి హరీష్,తన్నీరు పుల్లయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ,ముల్లంగి మురళి, గ్రామ ఉపాధ్యక్షుడు యరమాల ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు %ంఎ% సైదా, కొత్తపెల్లి రామకోటి,వజ్రాల వెంకటేశ్వర్లు,ఎరకల వెంకటేష్, కొత్తపెల్లి నరసయ్య,ఎర్రమల కృష్ణ. అలవాల వెంకటేశ్వర్లు, కొత్తపెల్లి నగేష్, విద్యుత్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**సెప్టెంబర్ 21 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని తుర్కపల్లి, గంగాపూర్ గ్రామాలలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్సై విద్య చరణ్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు దాడులు నిర్వహించారు. తుర్కపల్లి స్మశాన వాటికలో నలుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 9,470 నగదును సీజ్ చేశారు. గంగాపూర్ శివారులోని మల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఐదుగురిని పట్టుకుని, రూ. 3,960 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.





# వైభవంగా పెద్దమ్మగుడి నందు శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవములు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 21,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు ఆశ్వీయుజ మాసంలో అమ్మవారి శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవములు వైభవంగా నిర్వహించ బడుచున్నవి. ఇందులో భాగంగా ఈ సంవత్సరం అనగ సోమవారం నుండి 03.10.2025 గురువారం వరకు శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవములు (దసరా) అత్యంత వైభవోపేతముగా నిర్వహించబడును. ముఖ్యంగా తేది.02-10-2025 దసరా రోజున ఊరేగింపు సేవ మరియు ఉత్సవము వైభవంగా జరుగును. ఇట్టి ఉత్సవముల కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండియే కాక చుట్టుప్రక్కల ఇతర జిల్లాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేయుదురు కలవు. భక్తుల సౌకర్యార్థం అవసర ఏర్పాట్లు చేయడం జరిగినది. వివరములు ఈ దిగువ ప్రకారం

1) దేవాలయం గోపురంకు, ఆలయం పైన చుట్ట ప్రక్కలా, దేవాలయం ముందు విద్యుత్ దీపాలతో అలంకరణ చేయుట, లైటింగ్ బోర్డ్ ఏర్పాట్లు మరియు దేవాలయం కు రోడ్డుకు ఇరు ప్రక్కల ఎల్.ఇ.డి.లైట్లు ఏర్పాట్లు చేయుట జరిగినది.
2) దేవాలయంలో రంగులు, సున్నాలు వేయించనైనది.
3) పచార రథం, మైక్ ఏర్పాటు చేసి చుట్టు ప్రక్కల గ్రామాలు / పట్టణాలలో విస్తృత ప్రచారం చేయడం, గ్రామాలలో, పట్టణాలలో వాల్ పోస్టర్లు అంటించి, కర పత్రములు పంచుట జరిగినది. పాల్వంచ, కొత్తగూడెం, ఇతర పట్టణాలలో పెద్ద ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయుట చర్యలు చేపట్టడం జరుగుచున్నది.
4) ప్రారంభం రోజు దేవాలయం లోపల, వెలుపల, చుట్టు ప్రక్కలా వివిధ రకాల పూలదండల తో మరియు మామిడి, అరటి, కొబ్బరి ఆకులతో అందంగా అలంకరణ చేయుటకు చర్యలు గైకొనబడుచున్నవి.
5) ఉత్సవాల ప్రారంభం రోజున అనగా తేది: 22.09.2025 సోమవారం ఉదయం 9.30 గం?లకు స్థానిక గౌ౹౹ శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు దంపతులచే కలశస్థాపన పూజా నిర్వహించబడును.
6) ఉత్తవాలను శ్రీ అవధానుల శివసంతోష్ కుమార్ శర్మ గారి ఆధ్వర్యంలో ఋత్వికుల ఆధ్వర్యం నిర్వహించబడును.
ఉత్సవాల్లో మొదటిరోజు 22వ తేదిన శ్రీ శివాలయంలో లక్షబిల్వార్చన నిర్వహించబడును. అదేవిధంగా బాలపూజలు జరుపబడును. ఉత్సవాల్లో 2వ రోజు మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం, 3వ రోజు బుధవారం కార్యసిద్ధి గణపతి పూజ నిర్వహించ బడును. ఉత్సవాల్లో 4వ రోజు గురువారం అశ్వద్ద నారాయణ కళ్యాణం, 5వ రోజు శుక్రవారం అమ్మవారికి అష్టోత్తర కలాషాభిషేకం, 6వ రోజు శనివారం ఆంజస్వామి వారికి సహస్రనామవల్లి అర్చన(తమలపాకులు) నిర్వహించబడును. ఉత్సవాల్లో 7వ రోజు ఆదివారం నవగ్రహపూజలు, 8వ రోజు సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం, 9వ రోజు మంగళవారం శ్రీ శివాలయంలో శ్రీ సుబ్రమణ్యేశ్వర, కాలభైరవ స్వామివార్లకు పంచామృతాభిషేకం, అష్టోత్తరశతనామార్చనలు నిర్వహించబడును. ఉత్సవాల్లో 10వ రోజు బుధవారం దంపతిపూజ, సుహాసినిపూజ, సాయంత్రం సహస్రదీపాలంకరణ నిర్వహించ బడును.విజయదశమి పురస్కరించుకొని 25 మంది ప్రత్యేక సెక్యూరిటీ సిబ్బందిని, వాహన పూజలు, ఇతర పూజ కార్యక్రమముల నిమిత్తం 25 మంది అర్చకులను ఏర్పాటు చేయుట జరుగును. దసరా రోజున అమ్మవారి గ్రామసేవ (ఊరేగింపు) ముందు ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా కోలాట నృత్యం, వివిధ వేషాధారణలు, కర్రల పై నడిచే వారు. ప్రత్యేక బాణసంచా తదితర ఏర్పాట్లు చేయుటకు చర్యలు గైకొనబడుచున్నవి.
7) ఉత్సవాల 11 రోజులకు బందోబస్తు గూర్చి పోలీస్ వారికి మరియు మెడికల్ క్యాంప్ గూర్చి వైద్యశాఖ వారికి లేఖలు పంపించుట
8) భక్తుల సౌకర్యార్థం మంచినీటి వసతి, పారిశుద్యం ఏర్పాట్లు చేయటకు చర్యలు గైకొనబడుచున్నవి.
9) ఉత్సవాల అనంతరం తేది 03.10.2025, శుక్రవారం సామూహిక శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి వ్రతం, అన్నప్రసాద వినియోగం నిర్వహించబడును.
10) భక్తుల సౌకర్యార్థం అవసర ఏర్పాట్లు గావించి ఉత్సవం దిగ్విజయం చేయడానికి ఏర్పాట్లు చేయడమైనది అని తెలిపారు.

## చింతకాని మండలంలోని 24 గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్న 104 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 33,59,500/-

### సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.

**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :**సీఎం రిలీఫ్ ఫండ్ విడుదలకు సిఫారసు చేసి నిధులు విడుదలకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ,
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మరియు 24 గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు.
ఈ నిధులు నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం నుంచి ఉపశమనం కలిగించేందుకు పెద్ద ఆసరాగా నిలుస్తాయని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు తెలియజేశారు.



చింతకాని మండలం గ్రామాల లోని లబ్ధిదారుల వివరాలు:

| గ్రామం. పేరు | లబ్ధిదారుల సంఖ్య | మొత్తం (₹) |
|---|---|---|
| చింతకాని | 6 | 2,26,500 |
| అనంతసాగర్ | 2 | 43,000 |
| బస్వాపురం | 4 | 1,07,500 |
| బొప్పారం | 1 | 60,000 |
| చిన్నమండవ | 4 | 1,32,000 |
| గాంధీనగర్ | 1 | 27,500 |
| జగన్నాధపురం | 2 | 68,000 |
| కొదుమూరు | 8 | 2,86,500 |
| కోమట్లగూడెం | 4 | 87,500 |
| లచ్చగూడెం | 5 | 1,78,500 |
| మత్కేపల్లి | 4 | 1,71,000 |
| నాగిలిగొండ | 3 | 76,000 |
| నాగులవంచ | 11 | 3,51,500 |
| నరసింహాపురం | 3 | 92,000 |
| నేరడ | 4 | 1,70,500 |
| పందిళ్ళపల్లి | 5 | 2,00,000 |
| పాతర్లపాడు | 6 | 1,14,000 |
| ప్రొద్దుటూరు | 4 | 1,31,500 |
| రామాపురం | 1 | 60,000 |
| రైల్వే కాలని | 2 | 47,500 |
| రామకృష్ణాపురం | 9 | 3,06,000 |
| సీతంపేట | 7 | 1,57,500 |
| తిమ్మినేనిపాలెం | 4 | 1,50,000 |
| వందనం | 4 | 84,500 |
| మొత్తం. | 104 | 33,59,500 |



## ప్రజావాణి రద్దు- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 21,** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించనుండటం తో, జిల్లా అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఈ కారణంగా సోమవారం జరగవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి రేపు జిల్లా కార్యాలయానికి ప్రజావాణి కోసం దరఖాస్తులు ఇవ్వడానికి రాకూడదని కలెక్టర్ సూచించారు.

## సిపిఎం నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి

● మధిర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చేబోలు రమ



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని ఏక వచనంతో సంబోధించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమమే ప్రాధాన్యంగా పనిచేస్తున్న భట్టి ని విమర్శించడం సమంజసం కాదు.ప్రజాస్వామ్య యుతంగా, బాధ్యతయుతంగా, పక్షపాతం లేకుండా పనిచేస్తున్న నేత భట్టి విక్రమార్క ఉచిత బస్సు, ఉచిత కరెంటు, వంట గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారా...మీరు పాదయాత్ర మొదలుపెట్టిన లక్ష్మీపురం, గోవిందాపురం, గ్రామాల అభివృద్ధి, సుమారు 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రోడ్లు మొదలైనవి మీకు కనబడలేదా... పదియేండ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు, పేదల సమస్యలు గుర్తుకురాని మీరు భట్టి విక్రమార్క ఇంటిని ముట్టడిస్తామంటూ మాట్లాడడం భావ్యమా విజ్ఞులైన నియోజకవర్గ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో మీకు సమాధానం చెబుతారు
గౌరవ భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తు, అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తుంటే, వారిని విమర్శించటం మీకు సరికాదని చెబోలు రమ విమర్శించారు. ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు

## బోనకల్ మండలం లో సిపిఎం పార్టీ కి బిగ్ షాక్

**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**బోనకల్ మండలం నారాయపురం గ్రామం లో ని సిపిఎం పార్టీ నాయకులు సూర్య దేవర హనుమంతురావు దంపతులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొనున్నారు త్వరలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్ తో మంతానలు జరిపినారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# మధిర నియోజకవర్గం లో BRS కి భారీ షాక్

● ముదిగొండ మండల BRS పార్టీ మాజీ అధ్యక్షులు మీగడ శ్రీనివాస్ యాదవ్ పార్టీకి రాజీనామా



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు నియంత్రత్వ పోకడ, ఏక పక్షానిర్ణయాల కారణంగా బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను...
రాష్టంలో నేకాక మధిర నియోజకవర్గం తోపాటు ముదిగొండ మండల అభివృద్ధిని చూసి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో నేడు సోమవారం కాంగ్రెస్ పార్టీ లో ,నాతో పాటు మరి కొంతమంది నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరుతునట్లు విలేకరుల సమావేశం లో తెలిపిన బిఆర్ఎస్ ముదిగొండ మాజీ మండల అధ్యక్షులు మీగడ శ్రీనివాస్ యాదవ్...

## సత్యమూర్తి ఆధ్వర్యంలో స్వేచ్ఛ భారత్ కార్యక్రమం





**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**ఈరోజు చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో సేవ పక్వాడు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కన్వీనర్ బక్క సత్యమూర్తి ఆధ్వర్యంలో ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు %ఠ% ఆర్థిక విద్యుత్, ప్రణాళిక శాఖమాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల పరిధిలోని నాగులవంచ పంచాయతీ ఆఫీస్ నందు గ్రామానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 3,81,500/- రూపాయలు రూపాయల చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, నాగులవంచ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం మరియు రైల్వే కాలనీ గ్రామ శాఖ అధ్యక్షులు కొంపల్లి శేషగిరి కాంగ్రెస్ నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేసినారు.

చెక్కులనుఅందుకున్న లబ్ధిదారులు వివరాలు...

1) షేక్ గాలిబి 35,000/-
2) పరిటాల శీను 22,500/-
3)బొడ్డు ఇస్సాకు 24,000/-
4) దండుగుల. యాదమ్మ 23,500/-
5) బల్లి విజయ 40,000/-
6) తురక రామకృష్ణ 60,000/-
7) అనగాని మంగమ్మ 25,000/-
8) ఉప్పటాల వెంకయ్య 35,000/-
9) షేక్ మైబ్ 34,000/-
10) కోలేటి హనుమంతరావు 60,000/-
11) కోలేటి సత్యవతి 22,500/- లబ్ధిదారులకు మొత్తం 3,81,500 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, వెచ్చ మంగయ్య, ఎల్లంపల్లి చిన్న అప్పారావు, నెల్లూరి రమేష్, ముత్తినేని వెంకటేశ్వర్లు, కోలేటి పెద్ద బ్రహ్మం, చిర్ర లింగం బాబు, గంధం వెంకటరత్నం, ఎస్కే సొందు, బుక్య లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్, గార్లపాటి కాంతారావు, కాసాని బాలు, మంద సంపత్, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల పేరిట అక్రమ మట్టి రవాణా



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**ముదిగొండ మండలం చిరుమరి గ్రామంలో కాటమయ్య గుడి పక్క సందులో గుట్ట నుండి మట్టి అక్రమ రవాణాట్రాక్టర్ ఒక టక్కు 900౦100
రూపాయలకు మట్టి అక్రమ రవాణా.. జాతీయ హ్యూమన్ రైట్స్ ద్వారా ముదిగొండ మండల తాసిల్దార్ గారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది ప్రస్తుతం మట్టి తోలకం ఆగింది... సెలవు దినాల్లో మళ్లీ మట్టి అక్రమ రవాణా జరిగే అవకాశం ఉంది దయచేసి మైనింగ్ వాళ్ళు రెవెన్యూ వాళ్లు నిగా పెట్టగలరు ఒక రైతు తన పొలంలో నుండి పిడికెడు మట్టి బయటకు తీసుకెళ్లడానికి పర్మిషన్ కావాలి అలాంటిది ఎవరి అండదండలతో ఈ మట్టి అక్రమ రవాణా నడుస్తుంది పర్మిషన్ లేకుండా ఇంత ధైర్యంగా ఎలా మట్టి తోలకం చేస్తున్నారు

## దుర్గామాత దగ్గర జైశ్రీరామ్ యూత్ సభ్యులు లైట్లు ఏర్పాటు.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో.
శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మన గ్రామ దుర్గ మాత ఆలయం వద్ద జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్న యూత్ సభ్యులు.

## మండల ప్రజలకు ఎంగిలి పువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచనపల్లి గ్రామం యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కజంగారెడ్డి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపినారు.

ఆయన మాట్లాడుతూ బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేక మని, బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని అన్నారు, ప్రపంచంలో ఏ పండుగలోనైనా దేవుళ్లకు పువ్వులతో పూజలు చేస్తారని, ఒక్క బతుకమ్మకు మాత్రమే పూలనే ప్రత్యేకంగా మహిళలు పూజిస్తారని,మండల ప్రజలు సంఘం గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలని మీడియా ద్వారా తెలిపినారు.

## నేడు ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కు విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్రం ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం ఎడవెల్లి గ్రామానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి.
మధిర నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు , పలు సందర్భంలో ఎడవల్లి గ్రామంలో %ూజ,ూ% సబ్టేషన్ పనులు,సీసీ రోడ్లు శంకు స్థాపన, హై స్కూల్ నిర్మాణ పనుల, శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణం పనులు, పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.. వెంటనే స్పందించి ది.22వ తారీకు సోమవారం సాయంత్రం ఎడవల్లి గ్రామానికి విచ్చేస్తున్నానని చెప్పడం జరిగింది.. కావున గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు కార్యకర్తలు ఇతరులు పాల్గొనవలసిందిగా కోరుతున్నాం...

## మండల ప్రజలకు ఎంగిలి పువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజలకు బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపినారు.

ఆయన మాట్లాడుతూ బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేక మని, బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని అన్నారు, ప్రపంచంలో ఏ పండుగలోనైనా దేవుళ్లకు పువ్వులతో పూజలు చేస్తారని, ఒక్క బతుకమ్మకు మాత్రమే పూలనే ప్రత్యేకంగా మహిళలు పూజిస్తారని,మండల ప్రజలు సంఘం గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలని మీడియా ద్వారా తెలిపినారు.

## మండల ప్రజలకు ఎంగిలి పువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజలకు బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపినారు.

ఆయన మాట్లాడుతూ బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేక మని, బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని అన్నారు, ప్రపంచంలో ఏ పండుగలోనైనా దేవుళ్లకు పువ్వులతో పూజలు చేస్తారని, ఒక్క బతుకమ్మకు మాత్రమే పూలనే ప్రత్యేకంగా మహిళలు పూజిస్తారని,మండల ప్రజలు సంఘం గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలని మీడియా ద్వారా తెలిపినారు.

## మండల హెడ్ క్వార్టర్ లో మాదిగల ఐక్యవేదిక .అంబేద్కర్ నాగరాజు



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య**
ఈరోజు..చింతకాని మండల. హెడ్ క్వార్టర్ లో మాదిగల ఐక్యవేదిక. అంబేద్కర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి.వివిధ పార్టీలో ఉన్నవారు.. పెద్దలో హోదాలో ఉన్నవారు. పాల్గొనడం జరిగింది. . కిష్టాపురం సిపిఐ సీనియర్ నాయకులు ఏసు నా గిలిగొండ ఎంపీటీసీ భగవాన్ . మధిర బి. ఎస్ ..పి పార్టీ.. నియోజకవర్గ ఇంచార్జ్ దారెల్లి రమేష్ .. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఉపేంద్ర ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర . చింతకాని మండల టిఆర్ఎస్ నాయకులు బాలకృష్ణ .. మధిర నియోజకవర్గ ఇన్చార్జి స్వేరో శ్యామ్ .నవతరం సంస్థ అధ్యక్షులు రమేష్ .. టిఆర్ఎస్ నాయకులు .... పాతర్లపాడు సుందర్ రావు గారు... ప్రొద్దుటూరు పుల్లారావు .. చింతకాని బాబురావు చిన్న మండవ గ్రామం నుంచి.. ఎంఆర్పిఎస్ సీనియర్. నాయకులు పుల్లారావు రాంబాబు...నాగరాజు బసవపురం. కిషోర్ ఆశీర్వాదం ప్రొద్దుటూరు ..నుంచి ఎంపీటీసీ నాగార్జున . తిమ్మినేనిపాలెం.. ఉదయ్ డాక్టర్ తిరుమలపురం శ్రీనివాస్ రావు వెంకటేష ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి... అనంతరం మాదిగల ఐక్యవేదిక ప్రోగ్రాం నిర్వహించారు ఈ మాదిగల. ఐక్యవేదిక..ముఖ్య ఉద్దేశం ప్రతి గ్రామంలో ఉన్న ఎంపీటీసీలు. జడ్పిటిసిలు సర్పంచులు వార్డ్ మెంబర్స్ ముఖ్యంగా. కుల ఐక్యతతో ముందుకెళ్లాలని ఉద్దేశంతో నిర్వహించడం జరిగింది.... రాబోయే ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్ ఉన్న చోట. ప్రతి ఎస్సీ అభ్యర్థిని గెలిపించే. విధంగా ముందుకెళ్లాలని .ఈ మాదిగల ఐక్యవేదిక ప్రతినెల మొదటి వారంలో జరుగుతుంది... అదేవిధంగా. నవతారం చింతకాని మండల అధ్యక్షులుగా ఏకగ్రీవం. . అంబేద్కర్ నాగరాజు ఎన్నుకోవడం జరిగింది. ఈ మాదిగల ఐక్యవేది కి...వచ్చిన. ప్రతి ఒక్కరిని శాలవతో. సన్మానించిన అంబేద్కర్ నాగరాజు...

## పేరుకే పేదల హాస్పిటల్...

వైద్యం నీల్ అల్లాడి పాల్ రాజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21,**మల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఏఎంసీ కాలనీలో నిర్వహించారు. ఈ సమావేశానికి మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ.... భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పేరుకే పేదల వైద్యం , అనేక ప్రాంతాల నుండి వైద్యం కోసం పేదలు ఏరియా హాస్పిటల్ కి వస్తే వైద్యం అందని ద్రాక్షలా మారిందని, సరైన టైంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వలన ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం 200 పడగల హాస్పిటల్ లో ఉండాల్సిన వైద్యులను నర్సింగ్ సిబ్బంది ని ఏర్పాటు చేయడంలో అలసత్వం ప్రదర్శించడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్లో డబ్బులు పెట్టలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 200 పడకల ఆసుపత్రిలో వైద్యం మిద్యగా మారిందని, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్యం అందక ప్రైవేటు హాస్పిటల్ వెళ్తున్నారనీ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 200 పడకల ఆసుపత్రి లో ఉండవలసినటువంటి డాక్టర్లను, నర్సింగ్ స్టాప్ ను పూర్తి స్థాయిలో వైద్య సదుపాయం పేదలకు అందించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో శాంతి రాజు, రాజేష్, బర్ల రామకృష్ణ, ఏసు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శాంతి దినోత్సవం శుభాకాంక్షలు

: డా.పీటర్ నాయక్ లకావత్

**హింసను అంతం చేయడానికి ముందుకు రావాలి**



**సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న జరుపుకునే అంతర్జాతీయ శాంతి దినోత్సవం, సంఘర్షణ, ద్వేషం మరియు హింస లేని ప్రపంచాన్ని సృష్టించాలనే మానవాళి ఉమ్మడి లక్ష్యాన్ని గుర్తుచేస్తుంది. 1981లో ఐక్యరాజ్యసమితి స్థాపించిన ఈ రోజు ప్రపంచ సంఘీభావాన్ని ప్రోత్సహిస్తుంది మరియు వ్యక్తులు, సంఘాలు మరియు దేశాలు శాంతి మరియు అహింసకు ప్రాధాన్యత ఇవ్వమని ప్రోత్సహిస్తుంది. దాని శక్తివంతమైన సందేశంతో, అంతర్జాతీయ శాంతి దినోత్సవం కొనసాగుతున్న సంఘర్షణలను పరిష్కరించడం, భవిష్యత్తులో హింసను నివారించడం మరియు సామరస్య వాతావరణాన్ని పెంపొందించడం యొక్క తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుందని వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ లకావత్ మీడియాకు ఇచ్చిన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ, "శాంతి యొక్క ప్రాముఖ్యత" శాంతి అనేది ఎటువంటి యుద్ధ వాతావరణం లేకపోవడం అనే విషయాన్ని మనం గ్రహించాలి. అది కేవలం మననుండి మన కుటుంబం నుండి మాత్రమే ప్రారంభం కావాలని, న్యాయం, సమానత్వం మరియు మానవ హక్కుల పట్ల గౌరవాన్ని కలిగి ఉంటుంది. శాంతియుత సమాజం అంటే వ్యక్తులు భయం మరియు కొరత లేకుండా జీవించగల ప్రదేశం మరియు వ్యక్తిగత మరియు సామూహిక వృద్ధికి అవకాశాలు అందరికీ అందుబాటులో ఉంటాయి. లక్షలాది మంది సాయుధ పోరాటాలు, రాజకీయ అశాంతి మరియు హింసతో ప్రభావితమైన ప్రపంచంలో, శాంతి సందేశం గతంలో కంటే చాలా ముఖ్యమైనది అని డాక్టర్ఇ పీటర్ నాయక్ చెప్పారు.

అనంతరం వారు మాట్లాడుతూ, 2025 అంతర్జాతీయ శాంతి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను సమాజంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా కలిపించవలసిన ఆవశ్యకత ప్రతి పౌరుడిపై ఉంది. "శాంతి కోసం చర్యలు: ప్రపంచ లక్ష్యాల కోసం మన ఆశయం", స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో శాంతి పాత్రపై దృష్టిని ఆకర్షిస్తుంది. శాంతి లేకుండా, పేదరికం, ఆకలి, విద్య మరియు వాతావరణ మార్పు వంటి సమస్యలను పరిష్కరించడం కష్టమవుతుంది, ఇవన్నీ భవిష్యత్ తరాల శ్రేయస్సుకు కీలకం. శాంతిని పెంపొందించడం ద్వారా, అందరికీ, ముఖ్యంగా అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చే ప్రపంచ అభివృద్ధికి మనం ఒక పునాదిని సృష్టించవచ్చు అని డా. పీటర్ నాయక్ పేర్కొన్నారు.

"హింస యొక్క వాస్తవికత" దురదృష్టవశాత్తు, హింస ప్రపంచవ్యాప్తంగా ప్రబలంగా ఉన్న సమస్యగా మిగిలిపోయింది. సాయుధ పోరాటాల నుండి గృహ హింస వరకు, దురాక్రమణ చర్యలు జీవితాలను దెబ్బతీస్తాయి, కుటుంబాలను స్థానభ్రంశం చేస్తాయి మరియు సమాజాలను నాశనం చేస్తాయి. గ్లోబల్ పీస్ ఇండెక్స్ 2023 ప్రకారం, హింస ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏటా %వి%19.1 ట్రిలియన్లకు పైగా ఖర్చవుతుంది, ఇది ఆర్థిక స్థిరత్వం మరియు అభివృద్ధిపై దాని తీవ్ర ప్రభావాన్ని ప్రదర్శిస్తుంది. యుద్ధాలు మరియు సంఘర్షణలు ప్రాణాలను బలిగొనడమే కాకుండా పిల్లలకు విద్యను కూడా అందజేయవు, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను శిథిలావస్థకు చేరుస్తాయి మరియు మొత్తం ప్రాంతాలను అస్థిరపరుస్తాయి.

యుద్ధంలో కనిపించే హింసకు మించి, అనేక సమాజాలు లింగ ఆధారిత హింస, ద్వేషపూరిత నేరాలు మరియు వ్యవస్థాగత అసమానతలతో సహా దాచిన హింస రూపాలతో బాధపడుతున్నాయి. ఈ హింస రూపాలు తరచుగా గుర్తించబడవు కానీ వ్యక్తులు మరియు సమాజాలపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపుతాయి. అంతర్జాతీయ శాంతి దినోత్సవం ప్రతి ఒక్కరూ ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడాలని మరియు సురక్షితమైన, మరింత సమగ్రమైన ప్రపంచాన్ని సృష్టించే దిశగా కృషి చేయాలని కోరుతోందన్నారు.

"శాంతి కోసం చర్యలు" శాంతిని సాధించడం అనేది ఒక వియుక్త ఆదర్శం కాదుబీ దీనికి నిర్దిష్ట చర్యలు అవసరం. ప్రభుత్వాలు, సంస్థలు మరియు వ్యక్తులందరికీ పాత్ర ఉంది. శాంతిని ప్రోత్సహించడానికి విద్య ఒక కీలకమైన సాధనం. సానుభూతి, సహనం మరియు వైవిధ్యం పట్ల గౌరవం వంటి విలువలను బోధించడం ద్వారా, మనం మరింత శాంతియుత సమాజాలకు పునాది వేయవచ్చు. సంఘర్షణ పరిష్కార కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టడం, మానవతా ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం మరియు శాంతియుత విధానాల కోసం వాదించడం అన్నీ హింసను అంతం చేయడానికి అవసరమైన దశలు.

వ్యక్తిగత స్థాయిలో, చిన్న చర్యలు కూడా పెద్ద తేడాను కలిగిస్తాయి. దయను ప్రోత్సహించడం, శాంతియుత సంభాషణలో పాల్గొనడం మరియు అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడటం అనేవి మనం శాంతి సంస్కృతికి దోహదపడే మార్గాలు. స్థానిక సంస్థలతో స్వచ్ఛందంగా పనిచేయడం, అహింసా కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం మరియు శాంతిని నిర్మించే ప్రయత్నాల గురించి అవగాహన పెంచడం ఈ ప్రపంచ ఉద్యమంలో పాల్గొనడానికి అర్థవంతమైన మార్గాలు. అంతర్జాతీయ శాంతి దినోత్సవం శాంతి అనేది సుదూర కల కాదని, సమిష్టి కృషి ద్వారా మనం సాధించగల స్పష్టమైన లక్ష్యం అని మనకు గుర్తు చేస్తుంది. ఇది మన ప్రపంచం యొక్క స్థితి, మన చుట్టూ ఉన్న విస్తృతమైన హింస మరియు మరింత సామరస్యపూర్వక భవిష్యత్తును సృష్టించడానికి మనం తీసుకోగల చర్యల గురించి ఆలోచించమని మనల్ని సవాలు చేస్తుంది. విద్య, న్యాయవాదం లేదా వ్యక్తిగత చర్య ద్వారా, మనలో ప్రతి ఒక్కరికి శాంతిని ప్రోత్సహించడానికి మరియు మన సమాజాలలో హింసను తగ్గించడానికి శక్తి ఉంది. కలిసి పనిచేయడం ద్వారా, శాంతి నెలకొనే ప్రపంచాన్ని మనం నిర్మించగలము మరియు ప్రతి వ్యక్తి గౌరవం, భద్రత మరియు ఆశతో జీవించగలము అని వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ నేటి పరిస్థితులను ఉద్దేశించి ప్రజలకు పిలుపునిచ్చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య :**తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు చింతకాని మండలం సీతంపేట గ్రామానికి చెందిన నారపోగు జ్యోతి కి 21,500/-రూపాయలు, చంద్రకాని రమాదేవి కి 44,000/-రూపాయలు కొత్తపల్లి లక్ష్మి కి 28,000/-రూపాయలు మేడ ద్వారకా 18,500/-షేక్ సమినిబి 22,500/-నర్సింగుల మాధవి 23,500/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఈ పంపిణి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, ఉపాధ్యక్షులు నారపోగు మల్లయ్య,శాఖ సెక్రటరీ ఆవుల లింగయ్య, మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలూరి శ్రీనివాసరావు,పోలూరి పుల్లారావు,కాటమనేని పుల్లయ్య, జక్కుల సత్యం,మణికల వెంకటేశ్వర్లు,మాజీ వార్డ్ మెంబెర్స్ నారపోగు వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్,ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ కంపాటి వెంకటేశ్వర్లు, జాల శ్రీనివాస్, దేవాదయ కమిటీ మెంబెర్ బూర వీరబాబు, బూర వెంకట్రావు, కప్పల ఉపేందర్,మాజీ %ంఎ%% చైర్మన్ ఆవుల నాగమల్లేశ్వరావు, చంద్రకాని శేషయ్య, ఆవుల బాబు,నర్సింగుల బిక్షమయ్య, కంచర్ల పూర్ణ, జక్కుల వెంకటేశ్వర్లు, సారిక వెంకటేశ్వర్లు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పరిమళించిన రాజుపేట ఫైవ్ లైన్స్ యూత్ మానవత్వం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 21,**
భద్రాచలం పట్టణంలోని రాజుపేట కాలనీ ఫైవ్ లైన్స్ యూత్ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. లివర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చంద్రుగొండ నాగరాజు కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేసి సహకారాన్ని అందించారు. గత నెల రోజులుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజు ఆరోగ్య పరిస్థితి విషమించడం తో వైద్యులు హైదరాబాద్ కు తరలించాల్సిందిగా సూచించారు. అయితే నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించుకునే స్థోమతలేదని భార్య చంద్రుగొండ అరుణ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సహాయం కోరింది. ఆ విజ్ఞప్తిని గమనించిన ఫైవ్ లైన్స్ యూత్ తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. యువకుల ఈ ఉదారతను స్థానికులు ప్రశంసిస్తూ "ఇలాంటి సేవాభావం ప్రతి యువకుడిలో ఉండాలి" అని అభిప్రాయపడ్డారు. నాగరాజు భార్య, తల్లి తమ కుటుంబానికి అండగా నిలిచిన యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సేవా కార్యక్రమంలో యూత్ సభ్యులు రావుల అనిల్ కుమార్, కింతాడ మణికంఠ, నూకల కిరణ్, కిషోర్ చంద్రకాంత్, పృధ్వీరాజ్, ఈశ్వర్, సుమంత్, దుర్గాప్రసాద్, గౌతమ్, సంతోష్ తో పాటు పెద్దలు మార్కాపురం సీతారాములు, వీరభద్రం, ఆర్ఎంపీ వైద్యుడు డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో అలరించిన బాలసుబ్రమణ్యం సంగీత లహరి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 21,,**పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణంలో ఆదివారం నటరాజ్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ ఈవెంట్ వారి ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం సంగీత లహరి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. భద్రాచలంలోని గుప్తా కన్వెన్షన్ మందు జరిగిన ఈ కార్యక్రమాన్ని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ప్రారంభించగా ఆత్మీయ అతిథులుగా హైకోర్టు జడ్జి భీమపాక నగేష్ పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ , బుడగం శ్రీనివాస్ పాల్రాజ్ కాలేజీ చైర్మన్ వరలక్ష్మి తో పాటు పాల్గొన్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు బాలు పాడిన పాటలు పాడి బాలు గారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నటరాజ్ ఈవెంట్స్ ఆర్గనైజర్ నటరాజ్ (కింగ్) తో పాటు పలువురు పాల్గొన్నారు.

## లంబాడీలపై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టాలి .



- **ఈనెల 28న మహబూబాబాద్ జిల్లా లో జరిగే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభను విజయవంతం చేయండి**
- **ఖమ్మం జిల్లా లంబాడి జేఏసీ నాయకుల పిలుపు**

**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** బంజారా భవన్ నందు ఖమ్మం జిల్లా లంబాడి జేఏసీ నాయకుల ఆదివారం సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ఉద్దేశం సరైంది కాదని , కొంతమంది నాయకులు ఎస్టీలను అడ్డుపెట్టుకుని వారి స్వార్థ రాజకీయం కోసం కుట్ర పన్నుతున్నారని ఈ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు . ఇన్ని సంవత్సరాలు అన్నదమ్ములుగా కలిసి ఉన్న కొయ్య లంబాడి ఇతర ఎస్టి నాయకులు విడగొట్టి విభజించు పాలించు అనే అంశంతో రాజకీయం చేయాలని చూస్తున్నారని దీనిని గమనించాలని కోరారు . ఈనెల 28 న మహబూబాబాద్ జిల్లా జరిగే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో బంజారాలు తరలి రావాలని సూచించారు . లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొంతమంది చేస్తున్న కుట్రను లంబాడి జేఏసీ పూర్తిగా ఖండించింది. దీనికి నిరసనగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభను విజయవంతం చేయాలని జేఏసీ పిలుపునిచ్చింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం లంబాడి జేఏసీ నాయకులు బానోత్ వీరు నాయక్ , %ణతీ%. రాజ్ కుమార్ జాదవ్ , బానోత్ కిషన్ , బిక్షపతి రాథోడ్ , ధరావత్ రామ్మూర్తి , బానోత్ బస్కి నాయక్ , రవి రాథోడ్ , హరి నాయక్ , రాందాస్ ఏ డి , శోభన్ నాయక్ , సోమ్లా నాయక్ , రాంబాబు రాథోడ్ , మంగీలాల్ జాదవ్ , బాలాజీ , మంగ్య నాయక్ , శ్యామ్ లాల్ , రాజ్ కుమార్ , హీరాలాల్ , రాందాస్ , కిషన్ రాథోడ్ , సీతారాం , వీరు , దేవా, బాలాజీ , రాము , రాంజీ , కిషన్ , బాసు , తులసి రామ్ , వీరన్న , రవి , శాంతి కుమార్ , రాంబాబు , రమేష్ , డాక్టర్ బాలు , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

## పల్లెర్ల గ్రామంలో బతుకమ్మ సంబరాలు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిత్యాల పద్మ**

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**



పల్లెర్ల గ్రామంలో బతుకమ్మ సంబరాలు లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిత్యాల పద్మ గారి నివాసం దగ్గర వర్షంలో బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులు గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారులి

## లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు ఘనంగా ఆటపాటలతో నిర్వహిస్తూ మీడియాతో మాట్లాడుతూ. బతుకమ్మ అంటేనే తెలంగాణ మహిళ లోకానికి ప్రత్యేక మని, బతుకమ్మ పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని అన్నారు,



ప్రపంచంలో ఏ పండుగలోనైనా దేవుళ్లకు పువ్వులతో పూజలు చేస్తారని, ఒక్క బతుకమ్మకు మాత్రమే పూలనే ప్రత్యేకంగా మహిళలు పూజిస్తారని,మండల ప్రజలు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలని మీడియా ద్వారా తెలిపినారు.

## మండల ప్రజలకు పోలీస్ శాఖ మరియు రెవెన్యూ శాఖ హెచ్చరిక



**సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**చింతకాని మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా చిన్న మండవ మరియు తదితర గ్రామాలలో ఉన్న ఇసుక అక్రమ రవాణా అరికట్టుటకు పోలీసు మరియు రెవెన్యూ వారు ఇసుక రవాణాకు ఏర్పాటుచేసిన ఇసుక ర్యాంపులను తొలగించడం జరిగింది. మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే వారి పైన చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

## గార్లపాటి మనీషా ని సన్మానించిన వివిధ ప్రజాప్రతినిధులు.

**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**ఇటీవల విడుదలైన ఫలితాలలో మెడికల్ సీట్ సాధించిన గార్లపాటి సైదులు, యేసుకర్ణ కుమార్తె మనీషా ని సిపిఎం,సిపిఐ, బి.ర్.ఎస్, బి. ఎస్. పి నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది..






వారు మాట్లాడుతూ చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం లో మెడికల్ సీటు రావడం మాకు మా గ్రామనికి ఎంతో గర్వకారణం గా ఉంది అన్నారు,మరియు నిత్యం డైలీ కూలి పనులకు వెళ్లి జీవనం సాగించే గార్లపాటి సైదులు, యేసుకర్ణ తన కూతురుని ఇంత బాగా చదివించడం చాలా గొప్ప విషయం అన్నారు.

ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు సామినేని రామారావు బి ఆర్ ఎస్ మండల నాయకులు సామినేని అప్పారావు కృష్ణ , బి ఎస్ పి జిల్లా కార్యదర్శి, మరియు మధిర అసెంబ్లీ ఇంచార్జి దారెల్లి రమేష్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు.పంగ గోపయ్య . దారెల్లి సురేష్ .సిపిఎం మాజీ వైస్ ప్రెసిడెంట్ చెరుకుపల్లి. సుందర్రావు .గ్రామ వైద్యులు డాక్టర్.అచ్చయ్య ,రామకోటయ్య గరికపాటి వీరయ్య ఐతం సుందర్రావు శాంసన్ కొండలరావు దామల రవి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

● కలెక్టరేట్ లో తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :తొమ్మిది రోజుల పాటు సాగే ఆటపాటల పండుగ ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమైంది.కలెక్టరేట్ లో మహిళలు, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మహిళా ఉద్యోగులు అందరూ కలిసి బతుకమ్మ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, కుటుంబ సభ్యులందరిని ఒక దగ్గరికి చేర్చి, ప్రకృతితో మమేకమయ్యేలా చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ అని, బంధాలను, అనుబంధాలను గుర్తుచేస్తూ, ప్రకృతి ని ఆరాధిస్తూ జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఈ వేడుకల్లో కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న, సీడీపీవో లు, కలెక్టరేట్ మహిళా అధికారులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మండలప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరేందర్




సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య
చింతకాని సెప్టెంబర్ 21: మండల ప్రజలకు ఆడపడుచులకు చింతకాని ఎస్ ఐ వీరేందర్ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో దేవిశరనవరాత్రోత్సవాలు నిర్వహించుకోవాలని, ఉత్సవాల నిర్వహణ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మైక్ పర్మిషన్ తీసుకోవాలని, డీజేలకు అనుమతి లేదని,ఉత్సవాల నిర్వహణ సమయంలో అసభ్యంగా ప్రవర్తించిన వారిపట్ల కఠినచర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.మండపాల వద్ద అసభ్యకరమైన పాటలు నృత్యాలు చెయ్యరాదని నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని నిబంధనలను పాటించాలని, డీజేలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమని ఆయన పునరుద్ఘాటించారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన బతకమ్మ సంబరాలు



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:కళాశాల ఆవరణలో ప్రారంభమైన బతకమ్మ సంబరాలకి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సేకరించిన ఆకులు మరియు పువ్వులతో ప్రకృతికి హాని కలిగించే రంగులను వాడకుండా కళాశాల లేడీ ఫ్యాక్టరీ మరియు విద్యార్థినులు బతుకమ్మలను అంగరంగ వైభవంగా సుందరికరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు కోలాటాలతో పాటలతో మరియు డీజే తో బతుకమ్మ పాటలకు డాన్సులు వేస్తూ కళాశాల ఆవరణకు మంచి శోభ ని తీసుకొని వచ్చారు. కళాశాలలో బీ.టెక్, ఎం.టెక్, ఎం.బీ.ఏ, ఒకేషనల్, పాలిటెక్నిక్ డిప్లమా, డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ మరియు తదితర వివిధ రకాల కోర్సులతోపాటు న్యూ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కళాశాల ఖమ్మం నగరానికి పరిచయం చేస్తూ తద్వారా బహుళజాతి కంపెనీలని కళాశాలలకు రప్పించి విద్యార్థినీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా ఇస్తున్నామన్నారు. ప్రతిభ ఉండి 75 శాతం కన్నా ఎక్కువ మార్కులు డిగ్రీ కోర్సులో సాధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ కళాశాలలో ఐసెట్ ద్వారా జాయిన్ అయితే విద్యార్థిని విద్యార్థులకు కళాశాల నందు యూనివర్సిటీ కి చెల్లించే ఫీజులు మరియు ఎగ్జామినేషన్స్ మరియు ఇతర ఫీజులు అన్నియు కూడా మెరిట్ స్కాలర్ షిప్ క్రింద కళాశాల నుంచి అందచేయగలమని దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు.అదేవిధంగా కళాశాలలో ఏ సబ్జెక్ట్ లో నైనా నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ లు కళాశాల నందు అందజేస్తున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కళాశాలలో ఎక్స్పీరియన్స్ బోధన సిబ్బంది తో ప్రైవేట్ కార్పొరేట్ హైదరాబాద్ కళాశాలలకు దీటుగా మంచి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ వేడుకలలో డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థినులు పావని, యామిని, సమత, సంధ్య, నాగమణి, చైతన్య, రక్షిత, స్రవంతి, దీక్షిత శ్రీ సాయి ఆట పాటలతో బతుకమ్మ ప్రాంగణాన్ని ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ ఇంచార్జి ప్రసాద్, శ్రీనివాస్, కళాశాల ఏవో చిరంజీవి, ఇంచార్జీ ప్రిన్సిపాల్ చైతన్య , డిడియుజికెవై కళాశాల సిబ్బంది చరణ్, కోటి, రేష్మా, రమాదేవి, ఈశ్వరి, హేమలత విద్యార్థిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా పంపిణీ...

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : వానాకాలం పంటల సాగుకు అవసరమైన యూరియాను రైతులకు సకాలంలో సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు అవసరమైన 45,678 మెట్రిక్ టన్నుల యూరియాలో 41,000 మెట్రిక్ టన్నులు కేటాయించబడగా, ఇప్పటివరకు 32,494 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పి ఏ సి ఎస్), 26 ఆగ్రో రైతు సేవాకేంద్రాలు, 446 ప్రయివేటు డీలర్ల ద్వారా పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యం కోసం 66 కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, యూరియా కేంద్రాల వద్ద కూపన్ల ఆధారంగా పంపిణీ జరుగుతోందని తెలిపారు. అధిక సంఖ్యలో రైతులు వచ్చినా అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయడం వలన బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకాలు పూర్తిగా నియంత్రించబడ్డాయని కలెక్టర్ అన్నారు. ప్రతి 2,500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో రైతులకు ప్రయాణ భారం తగ్గిందని వివరించారు. ఇకనుండి జిల్లాకు కేటాయించిన యూరియా మొత్తాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.జిల్లాలోని ప్రతి రైతుకు సరైన సమయంలో యూరియా అందేలా పర్యవేక్షణ కొనసాగుతుందని, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమర్ధవంతంగా స్యాండ్ బజార్ల ద్వారా ఇసుక సరఫరా..



● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
● 5 స్యాండ్ బజార్ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఇసుక సరఫరా
● పుష్కలంగా ఇసుక - ఇందిరమ్మ ఇళ్లకు 1,100/- కే మెట్రిక్ టన్ను
● మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ
● జిల్లాలోని స్యాండ్ బజార్ లలో ఇసుక లభ్యతపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :
జిల్లాలో గృహ నిర్మాణ పనులకు, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు సహా అన్ని నిర్మాణాల అవసరాలకు తగినంత ఇసుక అందుబాటులో ఉన్నదని, పారదర్శకంగా, సమర్థవంతంగా ఇసుక సరఫరాకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టి ఎస్ ఎమ్ డి సి) ఆధ్వర్యంలో జిల్లాలో కూసుమంచి, మధిర, కామేపల్లి, సత్తుపల్లి, ఖమ్మం లలో స్యాండ్ బజార్లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి స్యాండ్ బజార్ లలో ఇప్పటి వరకు మొత్తం 5194 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో 634 మెట్రిక్ టన్నులు వివిధ అవసరాలకు సరఫరా చేసినట్లు, ఇంకను 4560 మెట్రిక్ టన్నుల ఇసుక స్యాండ్ బజార్ లలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి 1,100/- లకే మెట్రిక్ టన్ను ఇసుక అందిస్తున్నట్లు తెలిపారు. కూసుమంచి స్యాండ్ బజార్ లో 1058 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో ఇప్పటి వరకు 634 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందని, 424 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అలాగే మధిర లో 1164 మెట్రిక్ టన్నులు, కామేపల్లిలో 832 మెట్రిక్ టన్నులు, ఖమ్మం లో 1500 మెట్రిక్ టన్నులు, సత్తుపల్లి స్యాండ్ బజార్లో 640 టన్నుల ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. ఇసుక రీచ్ లను మహిళా సంఘాలకు కేటాయించి కూపన్ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సరఫరా చేస్తున్నామని, ఇసుక సరఫరా పారదర్శకతతో, సమయానికి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇసుక కొరత రాకుండా జిల్లాలో సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, ఎటువంటి సమస్యలైనా ఎదురైతే వెంటనే జిల్లా స్యాండ్ కమిటీకి సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎస్సై వీరేందర్ ని కలిసిన రాఘవపురం సిపిఐ పార్టీ నాయకులు



సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :చింతకాని పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వీరేంద్ర ని రాఘవపురం గ్రామపంచాయతీ సిపిఐ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి గిఫ్ట్ ఇచ్చిశుభాకాంక్షలుతెలియజేసినారు ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక..

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం సీకే న్యూస్ :ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "సాహిత్య, సాంస్కృతిక విభాగం " ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో తెలంగాణ రాష్ట్ర పండుగ " బతుకమ్మ ఉత్సవాలు" ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణ నుండి మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని లు బతుకమ్మలు తయారు చేసి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేసి అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. ఎస్ రాధిక మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని తెలిపారు. కళాశాల సాహిత్య, సాంస్కృతిక విభాగ కన్వీనర్ , తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు. బతుకమ్మ పాటలు పాడి అందరినీ అలరించారు. సాహిత్య, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. అందంగా తయారు చేసిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ అధ్యాపకులు శ్రీకృష్ణ, డీ వీ రావు,డీ.ఎస్.ఎస్ ఆర్.కృష్ణ, డా. రవి కుమార్, నరేందర్ రెడ్డి, డా. వీరా రెడ్డి, డా. నర్సింగ రావు, డా. రమేష్, హృదయరాజు, మాధవి, డా.రచన, డా.నీలిమ, ప్రసాద్, వంశీ, గణేశ్,సాయి, సునీత లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి ముదిరాజుల జల్లు

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 40 కుటుంబాల చేరిక



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శక్తి రోజురోజుకి పెరుగుతున్నది. తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన ముదిరాజు వర్గానికి చెందిన సుమారు 40 కుటుంబాలు ఆదివారం బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుని వస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల మనసులు గెలుచుకుంటున్నాయని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్, నాయకులు జడల రమేష్, చీకటి శ్రీను, బాజా సత్యనారాయణ, నేలమర్రి నాగేందర్, సోమనబోయిన మహేష్, మల్లారపు యాకన్న, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం బతుకమ్మ

● ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
● వేయి స్తంభాల గుడిలో మన బతుకమ్మ కార్నివాల్ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సి కె న్యూస్ ప్రతినిధి హనుమకొండ :తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవమైన బతుకమ్మకు ఎంతో విశిష్టత ఉందని, ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా పువ్వులను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

హనుమకొండలోని వేయి స్తంభాల గుడిలో మన బతుకమ్మ కార్నివాల్ ఉత్సవాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , ధనసరి అనసూయ ,కొండా సురేఖ గారు,ఎంపీ కడియం కావ్య ,మేయర్ , ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేయి స్తంభాల గుడిలో దేవుళ్లను దర్శించుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్ పర్సన్ వెన్నెల గద్దర్ ఆధ్వర్యంలో రూపొందించిన బతుకమ్మ పాటల సీడీని ఆవిష్కరించారు. అనంతరం మహిళా మంత్రులు,ఎంపీ, మేయర్ ,కార్పోరేషన్ ఛైర్మన్లు, ఇతర మహిళా ప్రజాప్రతినిధులు బతుకమ్మ విశిష్టతను తెలుపుతూ పాటలు పాడారు.మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలను పేర్చుకొని తరలి రావడంతో వారితో కలిసి బతుకమ్మ ఆడారు.వేయి స్తంభాల గుడి పరిసర ప్రాంతాలన్ని కొత్త శోభను సంతరించుకున్నాయి.



బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డలు తరతరాలుగా ఈ బతుకమ్మ సంబరాలను భక్తి శ్రద్ధలతో జరుపుకంటూ అమ్మవారిని కొలుస్తారన్నారు. ఆ అమ్మవారు ఆడబిడ్డల కోరికలన్నింటిని నెరవేర్చాలని ఆశిస్తున్నానని మంత్రి తెలిపారు. బతుకమ్మ పండుగ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తొమ్మిది రోజుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలను కల్లూరులోనే కొనసాగించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇచ్చిన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు....



**సికె న్యూస్ ప్రతినిధి** కల్లూరు మండల కేంద్రంలోని కల్లూరు మండల అధ్యక్షుడు.బానోతు నందు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు.మరియు గోర్ బంజారా జాతీయ రత్న అవార్డు గ్రహీత ధర్మసోత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాఘమయి దయానంద్ కి వినతి పత్రం అందించడం జరిగింది. దశరథ్ నాయక్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం కల్లూరు లోని ఎన్ఎస్పి ఆవరణలో సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో పేద గిరిజన విద్యార్థిని లకు విద్యాబోధన కొరకు గిరిజన ఆశ్రమ పాఠశాలను ప్రారంభించారు . ఆనాడు అన్ని సౌకర్యాలు విద్య బోధన పాఠశాల అన్ని సౌకర్యాలను దానిలోని ప్రారంభించి విద్యా బోధన అందిస్తున్నారు. క్రమేపి బాగానే ఉన్నా ఆగస్టు 4 నుంచి ఆ పాఠశాలలో విద్యార్థులు అస్వస్థత అస్వస్థతకు గురయ్యారు. క్రమేపి మొదటిగా సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయగా రెండవసారి వారం రోజుల తర్వాత మళ్లీ అస్వస్థతకు గురికాగా వంట చేసే వారిని బదిలీ చేశారు. సస్పెన్షన్ బదిలీలుకే పరిమితమై పూర్తిస్థాయిలో విచారణ చేయకుండానే మధ్యకాలంలో ఐటీడీఏ పిఓ కల్లూరు సబ్ కలెక్టర్ లు క్షేత్రస్థాయిలో విచారణ చేశారు .అట్టి విచారణలో మౌలిక వసతులు కొరకు 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన తర్వాత మళ్లీ అకస్మాత్తుగా ఆశ్రమ పాఠశాలను కల్లూరు నుంచి సత్తుపల్లికి తరలిస్తారని జీవో పాస్ చేసినారు. అట్టి ఆశ్రమం పాఠశాలను సత్తుపల్లి కి తరలించకుండా కల్లూరు రెవెన్యూ డివిజన్ లోనే ఉంచాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు. డాక్టర్. మట్ట రాగమయి దయానంద్ కి వినతిపత్రం అందించారు. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు. డాక్టర్ మట్టా. రాగమయి దయానంద్ మాట్లాడుతూ కల్లూరు రెవెన్యూ డివిజన్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లి తరలించకుండా ఐటీడీఏ పీవో రాహుల్ తో మాట్లాడి కల్లూరు రెవిన్యూ డివిజన్ లోనే ఉంచుతామని వారు అన్నారు. గిరిజన నాయకులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. రాష్ట్ర కార్యదర్శి గూగులోత్. కృష్ణ నాయక్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ నందు నాయక్.కల్లూరు మండల అధ్యక్షుడు బానోతు నందు నాయక్. తల్లాడ మండల అధ్యక్షుడు. భూక్య రవి నాయక్. భూక్య శీను నాయక్. బానోత్ వెంకటేష్ నాయక్. బానోత్ రవి నాయక్ . మాలోత్ నాగ నాయక్ . మనోజ్ నాయక్ శంకర్ నాయక్. వంశీ నాయక్ భూపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ దాస్ లో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం...






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 21,**తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ ఉత్సవాలు భద్రాచలం భగవాన్ దాస్ లో ఆనందోత్సాహాలతో ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు రంగురంగుల పూలతో అలంకరించి, సంప్రదాయ పాటలతో ఆడిపాడుతూ పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ పండుగను గౌరవంగా నిర్వహిస్తుంది.
అలాగే, మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సవాల్లో పాల్గొనగా, చిన్నారులు కూడా ఉత్సాహంగా బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేసుకుంటూ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓరియంటేషన్, ఫ్రెషర్స్ డే, బతుకమ్మ వేడుకలు...














**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం,సి కే న్యూస్ సెప్టెంబర్ 21,** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో ఓరియంటేషన్, ఫ్రెషర్స్ డే, బతుకమ్మ వేడుకలను ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ ఆధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకోసం నిర్వహించిన ఓరియంటేషన్ డే వేడుకకు అందరికీ సాదర స్వాగతం పలుకుతూ, డిగ్రీలో అడుగుపెడుతున్న అందరి జీవితంలో ఇది ఒక కొత్త అధ్యాయమనీ, డిగ్రీ విద్య చదవడమంటే పుస్తక జ్ఞానంతో పాటు, ఇది స్నేహాలను పెంచుకునే, కొత్త విషయాలను నేర్చుకునే, మీ ప్రతిభను ప్రదర్శించే వేదికనీ, మీలో ఉన్న సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను వెలికితీయడానికి అనేక క్లబ్‌లు, సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు ఉన్నాయని, వాటిలో చురుగ్గా పాల్గొంటారనీ వివరించారు. ఇక్కడ విద్యార్థులు కేవలం చదువులకే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, ఉజ్వలమైన భవిష్యత్తుకు కూడా సరైన పునాది వేసుకోవాలనీ, ఈ కళాశాల అందరికీ అద్భుతమైన అవకాశాలను అందిస్తుందనీ, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం జరిగిన బతుకమ్మ వేడుకలలో ప్రిన్సిపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ అనేది ప్రపంచంలోనే అరుదైనదనీ, తెలంగాణకు ప్రత్యేకమైన పూల పండుగ, దీనిని స్త్రీలు పూలతో అందంగా అమర్చిన బతుకమ్మలను గౌరమ్మ రూపంగా పూజించి జరుపుకుంటారని, ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రకృతిని, భూమిని, స్త్రీత్వాన్ని ఆరాధిస్తూ మహాలయ అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుగుతుందని, ఈ పండుగలో స్త్రీలందరూ వలయాకారంలో ఉండి మధ్యలో గౌరీదేవి ప్రతీకగా బతుకమ్మలను ఉంచి పాట పడుతూ, ఆట ఆడుతూ, ఉల్లాసంగా జరుపుకునే సంగీత నృత్యరూపకమనీ, చివరిరోజు 'సద్దుల బతుకమ్మ'తో ఈ పండుగ ముగుస్తుందన్నారు. అలాగే ఫ్రెషర్స్ డే ని ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంలో వైస్ ప్రిన్సిపల్ %డ% ఐ క్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూకీ, డాక్టర్ శ్రీహరి రెడ్డి, ఏసిఓ శ్రీదేవి, జాతీయ సేవా పథకం(%చీూ%) కోఆర్డినేటర్ డాక్టర్ జాహెద బేగం, నరేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ గోపాల్, కుమార్, సునీత, రవళిక, అధ్యాపకులందరూ విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సందేశించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఆనందోత్సాహాలతో, ఆటపాటలతో అలరించారు. బోధనేతర సిబ్బంది సుమతి, సన్నీ, సురేశ్, సుగుణ లు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి..

- రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న
- ఎమ్మిగనూరు పట్టణ పోలీసులు.
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.
- పట్టణ ఎస్ ఐ శ్రీనివాసులు.




**ఎమ్మిగనూరు టౌన్, సీకే న్యూస్ సెప్టెంబర్ 21,**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణ పోలీస్టేషన్ నందు రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు పట్టణ ఎస్ ఐ. శ్రీనివాసులు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో దొంగల బీభత్సం

- తాళం వేసిన మూడు ఇళ్ల తాళాలు పగలగొట్టి
- బీరువాలు ధ్వంసం చేసి రూ. 24 వేల నగదు, తులం బంగారం చోరీ.
- దర్యాప్తు చేపట్టిన పట్టణ పోలీసులు.





**ఎమ్మిగనూరు టౌన్, సీకే న్యూస్ సెప్టెంబర్ 21,**ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక వివర్స్ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసిన మూడు ఇళ్ల తాళాలు పగలగొట్టి, బీరువాలు ధ్వంసం చేసి రూ. 24 వేల నగదు, తులం బంగారం అపహరించారు. బాధితులు పురుషోత్తం ఇంటితో పాటు, పక్క ఇళ్ల వారిని బయటకు రాకుండా గడియలు వేసి దొంగతనానికి పాల్పడ్డారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దొంగల కోసం గాలింపు కొనసాగుతోంది.

# పెద్దల పండుగ కు వచ్చి అనంతలోకాలకు

**గుర్తు తెలియని వాహనం ఢీ కొని కడివెళ్ళ వాసి మృతి**

**ఎమ్మిగనూరు, సీకే న్యూస్ సెప్టెంబర్ 21,** పెద్దల పండుగ (పెథార్ల అమావాశ్య) ను జరుపుకోవడానికి సొంత ఊరికి వచ్చిన ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. వివరాలు ఇలా ఉన్నాయి.ఆదివారం ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారం కృషి విజ్ఞాన కేంద్రం దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీ కొని కడివెళ్ళ గ్రామానికి చెందిన బోయ పులికంటి నారాయణ కుమారుడు బోయ వెంకట రాముడు ( 38) మృతి చెందాడు. హైదరాబాద్ కు వలస వెళ్ళిన వెంకటరాముడు ,భార్య తో పాటు ఇద్దరు కుమారులు తో కలిసి తిరిగి గత 4 రోజుల క్రితం పెద్దల పండుగ కు వచ్చాడు. 2 రోజుల క్రితం భార్య దగ్గర 500 రూపాయిలు తీసుకొని కడివెల్ల నుండి ఆదోని కు వెళ్ళాడు. సెప్టెంబర్ 20 వ తేదీన ఆదోని లో వెంకట రాముడు బేల్దార్ పని చేసి 600 రూపాయలు కూలి తీసుకున్నాడు. పెద్దల పండుగ కోసం ఆదోని నుండి కడివెళ్ళ కు బయలుదేరాడో ఏమో కానీ ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో వెంకట రాముడు ను ఓ వాహనం ఢీ కొని తల చిద్రం అయింది .దీంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వెంకట రాముడు కు భార్య తో పాటు ఇద్దరు కుమారులు,ఒక కూతురు ఉన్నారు.ఎమ్మిగనూరు గ్రామీణ ఎస్ఐ కె శ్రీనివాసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


రష్మిక మందన్న స్టైల్ లుక్

# పిక్‌టాక్ : ఇదేం డ్రెస్ మేడం భలే ఉందే..!

తెలుగు ప్రేక్షకులకు 'తడాఖా' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ ఆండ్రియా జెరిమియా. ఈమె మల్టీ ట్యాలెంటెడ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈమె నటిగా ఎంట్రీ ఇవ్వడానికి ముందే ప్లే బ్యాక్ సింగర్‌గా చేసింది. తన గొంతుతో ఎంతో మంది హీరోయిన్స్ పాత్రలకు ప్రాణం పోసింది. పాట, మాట ఏదైనా ఆండ్రియా అదరగొట్టింది. నటిగా 2007లో పచ్చైకిలి ముత్తుచారం అనే తమిళ సినిమాతో నటిగా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతోనే నటిగానూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. మొదటి సినిమాతోనే ఇంతటి ప్రతిభ కనబర్చిన ఆండ్రియాకు దక్కిన ప్రశంసల గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఆండ్రియా ముందు ముందు మరిన్ని సినిమాలు చేస్తుందని అప్పుడే అనుకున్నారు. అన్నట్లుగానే తమిళ్ తో పాటు ఇతర భాషల్లోనూ ఆండ్రియా వరుస సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకుంది.

**వరుస తమిళ్ సినిమాలతో ఆండ్రియా జెరిమియా**

తడాఖా సినిమా తర్వాత తెలుగులో వచ్చిన ఆఫర్లను సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చిన ఆండ్రియా వరుసగా తమిళ సినిమాలను మాత్రమే చేస్తూ వచ్చింది. అప్పుడప్పుడు హిందీ, మలయాళ సినిమాలను సైతం చేసింది. చాలా ఏళ్ల తర్వాత తెలుగులో సైంధవ్ సినిమాను చేసిన విషయం తెల్సిందే. వెంకటేష్ హీరోగా వచ్చిన ఆ సినిమాలో ఆండ్రియా పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత లేదు. దాంతో ఆమె మళ్లీ తెలుగులో కనిపించలేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 18 ఏళ్లు అవుతున్నా ఇప్పటికే చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈమె నాలుగు తమిళ సినిమాలు చేస్తోంది. అవన్నీ కూడా వివిధ దశల్లో ఉన్నాయి. వచ్చే ఏడాదిలో కనీసం మూడు సినిమాలతో అయినా ఆండ్రియా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాదిలో ఈమె ఒక్క సినిమాను కూడా విడుదల చేయలేక పోయింది.

**సోషల్ మీడియాలో ఆండ్రియా అందాల షో**

సినిమాలు లేకున్నా సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా వైరల్ అవుతూనే ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నా యి. సాధారణంగానే ఆండ్రియా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆ ఫోటోలు ఎప్పుడూ నెట్టింట వైరల్ అవుతూ ఉంటాయి. ఈసారి అంతకు మించి అన్నట్లుగా థైస్ అందాలను చూపిస్తూ విభిన్నమైన ఔట్ ఫిట్ లో ఆండ్రియా చూపు తిప్పనివ్వడం లేదు. చాలా మంది నెటిజన్స్ ఇదేం డ్రెస్ మేడం భలే ఉంది అంటూ ఆమె షో ను తెగ ఎంజాయ్ చేస్తున్నారు. సెలబ్రిటీలు ఇలాంటి విభిన్నమైన ఔట్ ఫిట్ లను ధరిస్తేనే కదా జనాలు చూసేది అంటూ కొందరు



ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. ఆండ్రియా ఈ అందాల షో ను కొందరు ఎప్పటిలాగే ట్రోల్ చేయడం మొదలు పెట్టారు.

**చిన్నప్పటి నుంచే ఆండ్రియా స్టేజ్ షో లు**

ఆండ్రియా తమిళనాడులోని అరక్కోణంలోని ఒక ఆంగ్లో ఇండియన్ కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి మద్రాస్ హైకోర్ట్‌లో న్యాయవాది. చెన్నైలోని పెరంబూరులోని సెయింట్ జోసెఫ్స్ ఆంగ్లో ఇండియన్ కాలేజీ నుంచి డిగ్రీని తీసుకుంది. ఆండ్రియా ఎనిమిది ఏళ్ల వయసులోనే క్లాసికల్ పియానో నేర్చుకుంది. 10 ఏళ్ల వయసులో యంగ్ స్టార్స్ అనే జాక్సన్ ఫైవ్ స్టైల్ టీంలో భాగం అయ్యి స్టేజ్ షో లు ఇచ్చింది. థియేటర్ ఆర్టిస్టుగానూ ఆండ్రియా చేసింది. నాటకాలు వేయడం ద్వారా నటనలో ప్రావిణ్యం సొంతం చేసుకుంది. స్టేజ్ షో లు చేయడంతో పాటు, పలు కార్యక్రమాల్లో ఆండ్రియా పాడటం వల్ల మంచి గుర్తింపు దక్కించుకుంది. నటిగానే కాకుండా ఇప్పటికీ ఈమెను సింగర్‌గా చాలా మంది చూస్తూ ఉంటారు. ఆమె పాటలను ఇష్టపడే వారు చాలా మంది ఉంటారు.


సయీ మంజ్రేకర్ బాలీవుడ్ ఆకర్షణతో యువత సొగసును మిళితం చేస్తోంది

# స్టార్ భార్యతో యంగ్ హీరో రొమాన్స్...!



సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ పెళ్లి తర్వాత సినిమాలను తగ్గిస్తారు, కొందరు గ్లామర్ డోస్ తగ్గిస్తారు. ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లో పెళ్లి తర్వాత గ్లామర్ డోస్ పెంచిన హీరోయిన్స్ సైతం ఉన్నారు. అయితే సౌత్‌లో మాత్రం అలా లేదు. టాలీవుడ్, కోలీవుడ్‌లో నటిస్తున్న హీరోయిన్స్ పెళ్లి అయిన తర్వాత అదే తీరున సినిమాలు చేయడం మనం చూస్తున్నాం. ఒక హీరోయిన్ పెళ్లి అయిన వెంటనే సినిమాలు మానేయడం అనేది ఇప్పుడు లేదు. వారి ఇమేజ్‌కి తగ్గట్లుగా సినిమాలు చేయడం మనం చూస్తూనే ఉన్నాం. మలయాళ స్టార్ నటుడు ఫహద్ ఫాసిల్ భార్య నజ్రియా నజీమ్ అనే విషయం తెల్సిందే. హీరోయిన్‌గా ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా ఇప్పటికీ వరుస సినిమాలు చేస్తూనే ఉంది. ఆ మధ్య కొన్ని లేడీ ఓరియంటెడ్ సినిమాలను ఈ అమ్మడు చేసిన విషయం తెల్సిందే.

**ఫహద్ ఫాసిల్ భార్య నజ్రియా నజీమ్..**

ఒక వైపు ఫహద్ వరుసగా సినిమాలు చేస్తూ ఉంటే, నజ్రియా సినిమాలను తగ్గించింది అంటూ ఆ మధ్య కొందరు విమర్శలు చేశారు. ఇప్పుడు ఆ విమర్శలను తిప్పి కొట్టే విధంగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలను చేసేందుకు ఈమె రెడీ అవుతుందనే వార్తలు వస్తున్నాయి. అందులో కొన్ని రొమాంటిక్ కమర్షియల్ రోల్స్ సైతం ఉండబోతున్నాయి అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. మలయాళ సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం యంగ్ హీరో టోవినో థామస్ కు జోడీగా నజ్రియా నటించబోతుందని, వీరిద్దరి కాంబోలో ఒక రొమాంటిక్ ఎంటర్‌టైనర్ రూపొందబోతుంది అనే వార్తలు వస్తున్నాయి. అధికారికంగా ప్రకటన రానప్పటికీ మలయాళ మీడియాలో ఈ వార్తలు ప్రముఖంగా వస్తున్నాయి. ప్రస్తుతం నజ్రియా చేస్తున్న సినిమాల తర్వాత ఈ సినిమాను కమిట్ అవ్వబోతుందని అంటున్నారు.

**టోవినో థామస్‌కి జోడీగా నజ్రియా**

మలయాళంతో పాటు పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు దక్కించుకున్న యంగ్ హీరో టోవినో థామస్. ఈయన నటించిన సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్నాయి. అందుకే ఈయన సినిమాలకు మంచి స్పందన వస్తుంది. తెలుగులోనూ మంచి గుర్తింపు ఉన్న నజ్రియా మరియు టోవినో కలిసి నటించబోతున్న నేపథ్యంలో ఖచ్చితంగా పాన్ ఇండియా రేంజ్‌లో అంచనాలు పెంచే అవకాశాలు ఉన్నాయి. ఆకట్టుకునే విధంగా ఈ జంట ఉంటుందని ఇప్పటి నుంచే టాక్ మొదలు అయింది. ప్రస్తుతానికి సినిమా యూనిట్ సభ్యుల నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. కానీ మలయాళ సినిమా వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం వచ్చే ఏడాదిలో వీరి కాంబో మూవీ ఉంటుందని తెలుస్తోంది.

**అంటే సుందరానికి..**

ముహ్సిన్ పరారి దర్శకత్వంలో ఈ సినిమాను ఏవీఏ ప్రొడక్షన్స్‌లో ప్రముఖ నిర్మాత నిర్మించేందుకు రెడీ అవుతున్నారు. టైటిల్‌ను ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. స్క్రిప్ట్ వర్క్ దాదాపుగా పూర్తి అయ్యాయి అని, షూటింగ్ ప్రారంభంకు ఏర్పాట్లు చేస్తున్నారు. సినిమాను అధికారికంగా ప్రకటించారు. కానీ కాస్టింగ్ గురించిన క్లారిటీ కోసం అంతా ఎదురు చూస్తున్నారు. ఆకట్టుకునే కథ, కథనంతో సినిమాను రూపొందిస్తున్నారు. అంతే కాకుండా నజ్రియా, టోవినో కాంబో సీన్స్ తప్పకుండా అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా ఉంటాయి అనే విశ్వాసంను ప్రతి ఒక్కరూ వ్యక్తం చేస్తున్నారు. ఈ కాంబో కోసం ఎదురు చూస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఫహద్ తెలుగులో పుష్ప సినిమాతో ప్రేక్షకులకు దగ్గర అయ్యాడు. మరిన్ని సినిమాలు ఈయన చేయాలని తెలుగు ప్రేక్షకులు కోరుతున్నారు. ఫహద్ సైతం మంచి పాత్రలు వస్తే తప్పకుండా చేస్తాను అంటున్నాడు. నజ్రియా తెలుగులో అంటే సుందరానికి సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత కొన్ని ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. మళ్లీ ఈమె తెలుగులో ఎప్పుడు ఎంట్రీ ఇస్తుందో చూడాలి.